ఇప్పుడైతే కనిపిస్తున్నారు కదా! విఘ్నాలైతే వస్తాయి, బ్రాహ్మణుల యొక్క కార్యంలో విఘ్నాలు రాకపోతే సంలగ్నత కూడా ఉండదు. విఘ్నాలు లేకపోతే సోమరిగా అయిపోతారు. అందువలనే డ్రామానుసారం సంలగ్నత పెంచడానికే విఘ్నాలు వస్తాయి. ఇప్పుడు ఒక్కొక్కరి ద్వారా మాట విని అనేకులలో ఉత్సాహం వస్తుంది.

పిల్లలు మంచి అద్భుతం చేసారు. సేవలో ఋజువు మంచిగా చూపించారు. సేవ యొక్క అవకాశం ఇవ్వడానికి నిమిత్తంగా అయ్యారు కదా! ఒకరి ద్వారా సహజంగా అనేకుల వరకు ధ్వని చేరుకుంది కదా! అమెరికా వారు చాలా మంచి శ్రమ చేసారు. ధైర్యం మంచిగా పెట్టుకున్నారు. ఎక్కువ ధ్వని వ్యాపింపచేసే నిమిత్త ఆత్మను విదేశీయులే తీసుకువచ్చారు కదా! భారతవాసీ పిల్లలు కూడా చాలా మంచిగా శ్రమ చేసారు. ఆ శ్రమకు ఫలంగా మంచి సంఖ్య వచ్చారు. ఇప్పుడు భారతదేశం యొక్క విశేషాత్మలు కూడా వస్తారు. మంచిది.

విదేశం నుండి వచ్చిన పిల్లలందరికీ మరియు నలువైపుల ఉన్న భారతవాసీ పిల్లలకు, అందరు ఒకే విశేష శుద్ధసంకల్పంలో ఉన్నారు - విశ్వం యొక్క కోనకోనలో బాబా ప్రత్యక్షత యొక్క జెండా ఎగరవేయాలి అని - ఇలా శుభసంకల్పం తీసుకునే ఆత్మలకు, విశ్వపరివర్తకులు, విశ్వకళ్యాణకారులకు, సర్వశ్రేష్టాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## మనోహరమైన పిల్లలతో మనోభిరాముడైన బాబా యొక్క కలయిక .......24-2-83

సదా పిల్లలందరి యొక్క విశేషతను చూసేటటువంటి, దయ మరియు ప్రేమ సాగరుడైన శివబాబా మాట్లాడుతున్నారు :-

ఈరోజు విశేషంగా సదా ఉత్సాహ ఉల్లాసాలలో ఉండే పిల్లలను కలుసుకునేటందుకు వచ్చారు. రాత్రి, పగలు కలయిక జరుపుకోవాలి అనే సంకల్పమే ఉంటుంది. ఆకారరూపంలో కలయిక జరుపుకుంటున్నప్పటికీ సదా సాకారరూపం ద్వారా కలయిక జరుపుకునే శుభ ఆశ ఉంటుంది. ఈరోజు మమ్మల్ని కలుసుకోవాలి అని రోజులు లెక్కపెట్టుకుంటున్నారు. ప్రతి పిల్లవాని యొక్క ఈ సంకల్పం బాప్‌దాదా దగ్గరికి చేరుకుంటుంది మరియు బాప్‌దాదా తిరిగి బదులు ఇవ్వడానికి ప్రతి పిల్లవాడిని స్మృతి చేస్తూ ఉంటారు. అందువలనే ఈ రోజు మురళి చెప్పడానికి రాలేదు, కలుసుకోవాలనే సంకల్పం పూర్తి చేయడానికి వచ్చాను. కొంతమంది పిల్లలు మమ్మల్ని మాటల ద్వారా కలుసుకోలేదు అని మనస్సులోనే మధురాతిమధురమైన నిందలు కూడా వేస్తున్నారు. బాప్‌దాదా అయితే ప్రతి పిల్లవాడిని మనస్సు నిండుగా అయ్యే విధంగా కలుసుకుంటున్నారు. కానీ సమయం మరియు మాధ్యమాన్ని కూడా చూడవలసి వస్తుంది. ఆకారి రూపం ద్వారా ఒకే సమయంలో ఎంతమందిని, ఎంత సమయం కావాలంటే అంత సమయం మరియు అంతమందిని కలుసుకోవచ్చు. దీని కొరకు టర్న్ రావలసిన అవసరం లేదు. కానీ ఎప్పుడైతే సాకారసృష్టిలో సాకార తనువు ద్వారా కలయిక జరపుకోవాలో అప్పుడు సాకార ప్రపంచాన్ని మరియు సాకార శరీరం యొక్క లెక్కను చూడవలసి ఉంటుంది. ఫలానా గ్రూప్ ఫలానా రోజు కలుసుకుంటుంది


Created by Universal Document Converter

లేక ఒక గంట తర్వాత లేక అరగంట తర్వాత కలుసుకోవడానికి రండి ఇలా ఆకారి వతనంలో ఎప్పుడు రోజు యొక్క నిర్ణయం ఉండదు. ఈ బంధన మీకు మరియు బాబాకి సూక్ష్మవతనంలో, సూక్ష్మశరీరంలో ఉండదు. ఆకారిరూపం ద్వారా కలయిక జరుపుకునే అనుభవీలే కదా! అక్కడైతే ఒక రోజంతా కూర్చున్నా ఎవరు లేపరు. ఇక్కడైతే వెనుకకి వెళ్ళండి, ముందుకు వెళ్ళండి అంటారు. అయినప్పటికీ రెండు కలయికలు మధురమైనవి. డబల్ విదేశీపిల్లలు మరియు దేశంలో ఉండే పిల్లలు ఎవరైతే సాకారరూపంలో డ్రామానుసారం పాలన లేక ప్రత్యక్షస్వరూపం చూడలేదో ఇలా చాలా సమయం వెతికిన తర్వాత ఆకారంగా కలుసుకుంటున్న పిల్లలను బ్రహ్మాబాబా చాలా చాలా జ్ఞాపకం చేస్తున్నారు. ఈవిధమైన ప్రియమైన పిల్లల యొక్క విశేషమైన ఒక గుణాన్ని మహిమ చేస్తున్నారు - భలే వెనుక వచ్చారు కానీ ఆకారరూపం ద్వారా కూడా సాకారరూపం యొక్క అనుభవం చేసుకుంటున్నారు. అలాంటి అనుభవంతో మేము సాకారరూపాన్ని చూడలేదు అని మాకు అనిపించడంలేదు అంటున్నారు. సాకారంలో కూడా పాలన తీసుకున్నాము మరియు ఇప్పుడు కూడా తీసుకుంటున్నాము. ఆకార రూపంలో సాకారాన్ని అనుభవం చేసుకోవడం బుద్ధి యొక్క సంలగ్నతకి, స్నేహానికి ప్రత్యక్షరూపం. ఆకారంలో కూడా సాకారాన్ని చూస్తున్నట్లు అనిపిస్తుంది. ఇలా అనుభవం చేసుకుంటున్నారు కదా! ఇది పిల్లల బుద్ధి యొక్క చమత్కారానికి ఋజువు మరియు మనోభిరాముడైన బాబాకి సమీపమైన, మరియు మనోభిరాముడైన బాబా యొక్క మనోహరమైన పిల్లల ఋజువు. మనోహరమైన పిల్లలు కదా! మనోహరమైన పిల్లలు ఏ పాట పాడుతున్నారు? ఓహో బాబా, ఓహో నా బాబా. బాప్‌దాదా ప్రతి పిల్లవాడిని జ్ఞాపకం చేస్తున్నారు. వీరిని జ్ఞాపకం చేసారు, నన్ను జ్ఞాపకం చేసారో, లేదో తెలియదు అనుకోకండి. వారిపై ఎక్కువ ప్రేమ ఉంది, నాపై లేదు అనుకోకండి. బాబా నుండి విడిపోయి 5 వేల సంవత్సరాల తర్వాత మరలా కలుసుకుంటే మొత్తం 5 వేల సంవత్సరాల ప్రేమ ప్రతి ఒక పిల్లవానికి లభిస్తుంది కదా! 5 వేల సంవత్సరాల ప్రేమ 5-6 సంవత్సరాలలో లేక 10-12 సంవత్సరాలలో ఇవ్వాలంటే ఎక్కువగా ఇస్తేనే పూర్తి అవుతుంది కదా! కొద్ది సమయంలో ఎంత స్టాక్ ఇవ్వాలి! ఇంతగా ప్రేమ యొక్క స్టాక్ బాబా దగ్గర ఉంది. ప్రేమ తక్కువ అవ్వదు.

రెండవ విషయం - బాప్‌దాదా సదా పిల్లల యొక్క విశేషతను చూస్తారు. కొన్ని కొన్ని సమయాలలో పిల్లలు మాయా ప్రభావం కారణంగా కొద్దిగా అలజడి అయ్యే ఆట కూడా ఆడతారు అయినప్పటికీ బాప్‌దాదా ఆ సమయంలో కూడా ఈ పిల్లవాడు వచ్చిన విఘ్నాలను సంలగ్నతతో దాటి విశేషాత్మగా అయ్యి విశేషకార్యం చేసేవారు అనే దృష్టితో చూస్తారు. విఘ్నంలో కూడా సంలగ్నతా రూపాన్నే చూస్తారు. అప్పుడు ప్రేమ ఎలా తగ్గుతుంది! ప్రతి పిల్లవానిపై ఎక్కువ మరియు సదా ప్రేమ ఉంటుంది మరియు ప్రతి పిల్లవాడు సదా శ్రేష్టమే. అర్ధమైందా!


Created by Universal Document Converter